నేషనల్ హైవే రోడ్డు సమస్యకు పరిష్కారం ఎప్పుడు..?

విశాలాంధ్ర - ఆనందపురం: నేషనల్ హైవే రోడ్డు సమస్యకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందని ప్రజలు, వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో నిరుప యోగంగా ఉన్న పాత బ్రిడ్జిని మూసేయడంతో ప్రజలు, పాదచారులు, వాహనదారులు, వ్యాపారస్తులు ఇబ్బం దులు పడుతున్నారు. తప్పుడు ప్లానింగ్‌తో నిత్యం ప్రజ లను ఇబ్బందులకు గురి చేస్తూ రద్దీగా ఉన్న కూడలిలో విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళుతున్న జాతీయ రహదారిని ఫ్లైఓవర్ మీద నుండి కాకుండా వాహన

మార్గాలను వేములవలస సర్కిల్ గుండా హైవే లైన్ ఇవ్వడం వలన ఇబ్బందులు తలెత్తాయి. వైజాగ్ నుంచి వస్తున్న వాహనాలు శ్రీకాకుళం వెళ్లాలంటే బ్రిడ్జి క్రింది నుంచి వెళ్లడం వలన బ్రిడ్జి కిందన ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు చేసిన తప్పిదం వలన ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఈ విషయంపై గతంలో ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా ఫలితం మాత్రం శూన్యం. నాయకులు కొంతమంది ఈ విషయంపై తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేనిఎడల జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధిలో పలు అభివృద్ధి పనులకు వైసీపీ పశ్చిమ నియోజ కవర్గం సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ శంకు స్థాపన చేశారు. 40వ వార్డులో స్థానిక కార్పొరేటర్ జి.నాగే శ్వరావు ఆధ్వర్యంలో 20 లక్షల రూ.లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య వారి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

విశాలాంధ్ర - చీడికాడ: ఆధ్యాత్మికతతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని టీడీపీ నియోజకవర్గం నా యకులు పైలా ప్రసాద రావు అన్నారు. మండలంలోని అర్జునగిరి గ్రామ ంలో అయ్యప్ప మాలధారణ స్వాములు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శిం చుకుని అన్నసమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ పెంటకోట అమ్మతల్లినాయుడు, కసిరెడ్డి గణపతి, జాజిమొగ్గల ప్రసాద్, వై.లక్ష్మణ్, జాజి మొగ్గల సత్య నారాయణ, గూడెపు కామరాజు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఆధునీకరణ పనులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డుకి సంబంధించి శ్మశాన వాటికలో ఆధునీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పనులకు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. కొన్నేళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీవీఎంసీ నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న పనులను కార్పొరేటర్ నరసింహ పాత్రుడు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, అడిగర్ల రమణ, వర్క్ ఇన్స్పెక్టర్ గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చూపు పునరుద్ధరణకు కార్నియా మార్పిడి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కార్నియా అంధత్వం వున్న రోగులకి చూపు పునరుద్ధరించడానికి కార్నియా మార్పిడి చికిత్స ఉత్తమమని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కార్నియా కన్స ల్టెంట్ డాక్టర్ ముగుందన్ అన్నారు. మంచి చూపునకు ఒక స్పష్టమైన ఆరోగ్యవంతమైన కార్నియా తప్పనిసరన్నారు. ఒకవేళ అది గాయపడినా, వాచినా, లేదా దెబ్బ తిన్నా కంటిలోనికి కాంతి కేంద్రీకరించబడదని అన్నారు. ఈ స్థితిని కార్నియా అంధత్వం అంటామని, ఇది కార్నియా వ్యాధి, గాయం, లేదా ఇన్ఫెక్షన్ వలన రావచ్చునన్నారు.

పెంటకోటలో మీ భూమి మా హామీ

విశాలాంధ్ర - పాయ కరావుపేట: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష కార్య క్రమాన్ని మీ భూమి మా హామీ పేరుతో అధికారులు మండలంలో పెంటకోట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ కె.జయప్రకాష్ మాట్లాడుతూ మీ భూమి మా హామీ కార్యక్రమం గురించి వలంటీర్లు, సచివాలయం సిబ్బంది గ్రామ పరిధిలో గల కుటుంబాలకి అవగాహన కల్పించి సర్వేకి సహకరించేలా చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీటీసీ కలిదిండి సతీష్ రాజు, సర్పంచ్ చేపల నాగమణి, ఉప సర్పంచ్ చిక్కాల సూర్యనారాయణ, దేవవరపు రాజేష్ కన్నా పాల్గొన్నారు.

నేడు శ్రీ దారాలమ్మ తల్లి ఆలయంలో గాయత్రి హోమం

విశాలాంధ్ర - సీలేరు: జీకే వీధి మండలం దారకొండ శ్రీశ్రీశ్రీ దారాలమ్మ తల్లి దేవాలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం ఉదయం 5 గంటల నుండి గాయత్రి హోమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దారకొండ భక్తులు పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా దారాలమ్మ తల్లి దేవాలయంలో గురువారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భక్తులందరూ కలిసి గాయత్రి హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం 11 బిందెల పసుపు నీళ్లతో అభిషేకం చేయనున్నట్టు తెలిపారు.

జనసైనికుల చొరవతో సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రంలోని మాడుగుల పంచాయతీ పరిధిలో ఉన్న 10వ వార్డ్‌లో సైడ్ కాలువ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జనసైనికులు చలించి పోయారు. 25 వేలు రూపాయలు తమ సొంత డబ్బులతో జనసేన పార్టీ నాయకులు రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో కాలువ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ల చిన్నా, రాపేటి నూకరాజు, కూడా మహేష్, గల్లా గణేష్, ఇల్లపు రమేష్, వేపాడ నాగు, శాంతో సురేష్, మంచాల శివ పాల్గొన్నారు.

18 నుంచి జిమ్సర్‌లో రేడియాలజిస్ట్‌ల శిక్షణ

విశాలాంధ్ర - మధురవాడ: ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఏపిఐఆర్ఐఏ), యుకెకు చెందిన రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్ సంయుక్తంగా నవంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) సదస్సును నిర్వహిస్తున్నాయని జిమ్సర్ రేడియాలజీ విభాగాధిపతి బి.కె.దుర్గాప్రసాద్ తెలిపారు. భారత్, యుకెలకు చెందిన ప్రముఖ రేడియాలజీ నిపుణులు డాక్టర్ రాదేష్ లాలం, డాక్టర్ హరుణ్ గుప్తా, డాక్టర్ యారోన్‌బెర్కవిజ్, డాక్టర్ దానూబ్ దలిలి హాజరై శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు.

నేత్రపర్వంగా అప్పన్న కళ్యాణం

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వ చనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఏయూలో పర్యావరణ విధ్వంసం

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

విశాలాంధ్ర - విశాఖ: ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతు న్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.నాగ రాజు విమర్శించారు. ఏయూ మైదానంలో ఉన్న పెద్ద చెట్లును పూర్తిగా ధ్వంసం చేసారన్నారు. పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి వందలాది వృక్షాలను నాశనం చేయడం వల్ల భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలైన పీతల వానిపాలెం, శివాజీ పాలెం, బలరాం నగర్, మద్దిలపాలెం, తారా మసీదు తదితర ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాం గణంలో హాస్టల్స్ కూడా జలమయమవుతాయని చెప్పారు. హుదుద్ తుఫాను విధ్వంసం కన్నా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేసిన విధ్వంసమే ఎక్కువగా ఉందని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన ఆంధ్రా యూనివర్సిటీ ఉప కులపతి, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సభ విజయవంతమే మనందరి లక్ష్యం కావాలి

ఎంపీ విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈ నెల 12వ తేదీన విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిల భారీ బహిరంగ విజయవంతం చేయడమే మనందరి లక్ష్యం కావాలని రాజ్యసభ సభ్యులు, వైసీపీ పార్లమెంటరీ నేత విజయ సాయి రెడ్డి పిలుపునిచ్చారు. విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో బుధవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలలోని 13 నియోజక వర్గాలకు ఇప్పటికే వాలంటీర్లు చేరుకున్నారని అన్నారు. ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంత మంది వస్తున్నది ఖచ్చితమైన సమాచారం ఉండాలని అన్నారు. 11వ తేదీ సాయంత్రం 7:30 గంటలకు ప్రధాని విశాఖకు చేరుకుంటారని రాత్రికి చోళా అతిథి బంగ్లాలో బస చేస్తారని అన్నారు. 12వ తేదీ ఉదయం ప్రధాని బహిరంగ సభకు చేరుకునే గంట ముందుగానే వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు బహిరంగ సభకు చేరుకునేలా చూసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు దృష్ట్యా వాహనాల్లో వస్తున్న వారికి ఈ విషయం చేరవేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యన్నారాయణ, సత్యవతి, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు అవంతి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీలు వంశీక్రిష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, రవీంద్రబాబు, తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కేకే రాజు పాల్గొన్నారు.

కొండిబలో సమగ్ర భూ రీసర్వే ప్రారంభం

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు మంచి జరగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన జగనన్న సమగ్ర భూ సర్వే మండలంలోని కొండిబా పంచా యతీ లింబగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 500 ఎకరాలలో చేపట్టారు. సర్పంచ్ పంచాడి పున్నమ్మ పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పున్నమ్మ మాట్లాడుతూ సమగ్ర సర్వే వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కృష్ణ, టోకూరు సర్వే సునీల్ రాజ్, పైనం పాడు సర్వేయర్ కృష్ణంరాజు, గ్రామ వలంటీర్ రవికుమార్, విఆర్ఐలు రాజ్‌కుమార్, గోపన్న, సుందరమ్మ, వార్డు సభ్యులు బిమల, వీఆర్ఓ మసురు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు అందుకున్న బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ 91వ వార్డు బుచ్చిరాజుపాలెం గవర వీధి శ్రీ గౌరీ సేవ సంఘం అధ్వర్యంలో జరుగుతున్న శ్రీ గౌరీ పరమేశ్వరులను జీవీఎంసీ కో - ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డ్ వైసీపీ అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, పార్టీ నాయకులు దొడ్డి రామ చంద్రరావు, మళ్ళ రామారావు, దొడ్డి సతీష్, దొడ్డి కన్న, ఉటపల్లి గోవింద్, గౌరీ సేవ సంఘం అధ్యక్షుడు శరగడం మహాలక్ష్మి నాయుడు, సెక్రటరీ మళ్ళ కనక రాజు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలపై శిక్షణ

విశాలాంధ్ర - పద్మనాభం: కోరాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కోరా లక్ష్మణరావు సౌజన్యంతో శారద వ్యాలీ డెవలప్మెంట్ సమితి ఉద్యానవన పంటలపై రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉద్యానవన జిల్లా అధికారి మన్మధరావు మాట్లాడుతూ ఉద్యానవన పంటలపై ఎన్నో రాయితీలు ఉన్నాయని రైతులంతా ఒకే పంటగా కాకుండా అన్ని రకాల పంటలను ప్రోత్సహించాలని అన్నారు. చిరుధాన్య పంటలను సాగు చేస్తూ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలకు ప్రభుత్వం ఎన్నో రకాలుగా సబ్సిడీలు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి సబ్ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్, మండల అధికారిని స్వాతి, జెడ్పీ ఎన్ఎఫ్ డివిజనల్ అధికారి వెంకట్రావు, సంస్థ టీం లీడర్ ఎల్.నాయుడు, సర్పంచ్ కోరాడ లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది సెక్రటరీ శ్రీనివాస్, వీఆర్వో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం



విశాలాంధ్ర - అచ్యుతాపురం: సమస్యల పరిష్కారానికే గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేపట్టారని ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తిరాజు అన్నారు. బుధవారం మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమార వర్మతో కలిసి ఇరువాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో గడిచిన మూడున్నరేళ్లలో ప్రజలకు సంక్షేమ పథకాలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వలంటీర్లకు బ్యాగ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణను ఉపసహరించుకోవాలి

విశాలాంధ్ర - అరకులోయ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 11న విశాఖ పర్యటన సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించు కుంటున్నామని ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అరకులోయ డిగ్రీ కళాశాలలో నిరసన చేపట్టారు. మోడీ గోబ్యాక్ గోబ్యాక్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రంలో రావలసిన ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రంగా ద్రోహం చేసి ఆంధ్ర ప్రజలకు మొఖం ఎలా చూపిస్తారని ప్రశ్నిం చారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు జీవో నెం 3 పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె.సిమోన్, పి.కృష్ణ, జి.కార్తిక్, జి.హరి, ఎస్.సింగ్, రవి ప్రసాద్, విద్యార్థులు శ్రీను, టి.హరి చంద్ర, ప్రసాదు, ఆర్.హరి, సైమన్, పి.రామ్ తదితరులు పాల్గొన్నారు.

25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: జిల్లాలో ఈ ఏడాది 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. అందుకు జిల్లా వ్యాప్తంగా 56 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాల న్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ. 20 40లు, ఎ గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2060లు మద్దతు ధర నిర్ణయించటం జరిగిందన్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల మిలర్లతో రైతు భరోషా కేంద్రాలను టై అప్ చేసి టాగింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులకు యూజర్ ఐడి, పాస్ వర్డ్ క్రియేట్ చేసి అందిం చాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్‌ను ఆదేశించారు. 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేకరణ ప్రారంభించా లన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్లు శుభం బన్సాల్, ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: యలమంచిలి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధి నాలుగు మండలాల్లో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి బుధవారం పొలంబడి డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారి జీవీఎస్ఎన్ఎస్ లీలావతి వ్యవసాయ సిబ్బందికి పొలంబడి, పంటల సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఏ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి రైతుకు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డా. గౌరి, బీసీటీ కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వానా ప్రసాద్‌రావు, వ్యవసాయ అధి కారులు శంకర్, గోవిందు, విజేత, సౌజన్య, బి.తరుణ్ రెడ్డి, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అనుమతుల్లేని చేపల చెరువులను మూసివేయాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండలంలోని నిబంధనలను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా జీఓ 7.15ను పక్కన పెట్టేసి యథేచ్ఛగా చేపల పెంపకం చేపడుతున్నారని వెంటనే మూసివేయాలని కోరుతూ డి.వెంకన్న మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణ రావుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మండలంలో దాదాపుగా వెయ్యి ఎకరాలు వరకు తవ్వకాలు చేపట్టారని దేవుని మాన్యాన్ని అసైన్డ్ భూములు సైతం వదిలి పెట్టడం లేదని తెలిపారు. దేవరాపల్లి మండలంలో మామిడిపల్లి ఎం.అలమండ, కొత్తపెంట తారువ, చేనులపాలెం, పెదనం దిపల్లి, కలిగొట్ల, బోయిల కింతాడ తిమి రాం మారేపల్లి దేవరాపల్లి తదితర ప్రాంతాల్లో అక్రమ వ్యాపారం సాగుతు ందన్నారు. అనుమతులు లేకపోయినా చేపల చెరువులను కొనసాగిస్తున్నారని వినతిలో తెలిపారు.

ప్రారంభానికి సిద్ధంగా పశువైద్య కేంద్రం

విశాలాంధ్ర - నాతవరం: మండల కేంద్రంలో పశు వైద్య కేంద్ర భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో పాడి రైతులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్య కేంద్రం భవనం శిథిల మవ్వడంతో ఇక్కడ పని చేసే సిబ్బందితో పాటు పాడి రైతులు ఇబ్బంది పడేవారు. దీంతో పశు సంవర్ధక శాఖ అధికారులు 2021లో నాతవరంలో పశువైద్య కేంద్ర నూతన భవన నిర్మాణ పనులకు రూ.26 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పశు వైద్య కేంద్ర భవనాన్ని నిర్మించారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కోటవురట్ల: మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అప్పలనాయుడు అధ్య క్షతన జరిగిన సర్వసభ్య సమావేశం రసాభాసగా కొన సాగింది. సభలో శాఖల వారీగా చర్చ జరుగుతుండగా ఉపాధి హామీ పథకంపై పలువురు ప్రజా ప్రతినిధులు పలు ప్రశ్నలు సంధించారు. ఏపీవో గంగు నాయుడు ప్రజా ప్రతినిధుల మధ్య మాటలు యుద్ధం కొన సాగింది. దీంతో సభ అదుపుతప్పి రసాభాస చోటుచేసు కుంది. ఎంపీడీవో చంద్రశేఖర్ జోక్యం చేసుకొని ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇవ్వవలసిన బాధ్యత ఉందని ఏపీవో గంగు నాయుడుకి చెప్పారు. జల్లూరు గ్రామ ంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్య క్రమాల సమాచారం అధికారులు తనకు చెప్పడం లేదని వైస్ ఎంపీపీ చక్కా సుజాత సభలో ఆవేద వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్, వెలుగు, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, తదితర శాఖల ప్రగతిపై సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమాదేవి, ఈవోపీఆర్డీ ప్రేమ్ సాగర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కరుణ, పంచాయతీరాజ్ జేఈ వర్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన

విశాలాంధ్ర - నర్సీపట్నం: రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన నడుస్తుందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణరెడ్డి అన్నారు. బుధవారం వీరు నర్సీపట్నం వచ్చి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును కలిసి సంఘీభావం తెలిపి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఎవరైనా విమర్శి ంచినా, ప్రశ్నించినా తట్టుకోలేక అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు.

జల జీవన్ మిషన్‌ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం తెలిపారు. బుధవారం మండలంలోని పాతకోట పంచాయితీ మంగేలి మామిడి గ్రామంలో జల జీవన్ పథకం ద్వారా మంజూరైన బోరుకు శంకు స్థాపన చేశారు. జలజీవన్ పథకం ద్వారా 3 లక్షల 50 వేల రూపాయలతో ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేసి మంచినీటి సమస్య పరిష్కరిస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్టీ లక్ష్మి, వైసీపీ నాయకులు చిన్నయ్య, కామరాజు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో పేరెంట్స్ డే

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ బక్కన్నపాలెం రోడ్లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్స్ డే వేడుకలని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చెప్పిన రైమ్స్, చేసిన డాన్స్ చూపరులను ఆకట్టుకున్నాయి. కొంతమంది పేరెంట్స్ చిన్నారుల స్వభావాలు గురించి చక్కగా మాట్లాడారు. అలాగే వందరోజుల కార్యక్రమం జరగ్గా ఈ 100 రోజులలో చిన్నారులు నేర్చుకున్న విషయాలు చక్కగా వేదిక మీద ప్రద ర్శించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, పాఠశాలల రీజనల్ ఇన్చార్జ్ ఆశిబాబు, ప్రిన్సిపాల్ సం దీప్, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ప్రీ ప్రైమరీ కో-ఆర్డినేటర్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దీప్తి, ప్రీ ప్రైమరీ టీచర్లు పాల్గొన్నారు.

తమ గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేయరూ....

విశాలాంధ్ర - జీకే వీధి: జీకేవీధి మండలం పెళ్ళికొంది గ్రామంలో సుమారు 50 సంవత్సరాల నుండి పాఠశాల లేదని జీకే వీధి వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనందరావుకు గ్రామస్తులు తెలియజేశారు. జీకే వీధి మండలం పెదవలస పంచాయతీ పెళ్ళిగొంది గ్రామం సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయని, 30 మందికి పైగా పిల్లలున్నారని, పిల్లిగొందికి సూరవారం మధ్యలో పెద్ద కాలువ దాటి వెళ్లాల్సి వస్తుందన్నారు. వీళ్ళందరూ సురవరం ఎంపీపీ స్కూల్‌కు వెళ్తున్నారని, గ్రామం నుండి సురవరం వరకు మూడు కిలోమీటర్లు దూరంలో స్కూల్ ఉండడం వలన వర్షాకాలంలో, శీతాకాలం చలితో కాలినడకన వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని తల్లిదండ్రులు వాపోయారు. స్పందించిన ఆనందరావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర - రాంబిల్లి: గత 17 సంవత్సరాలుగా తమ సమస్యలు పరిష్కరించండి అంటూ పోరాటాలు చేస్తున్నా నేవీ నిర్వాసితుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తున్నాయని ఇప్పటికైనా వీరి సమస్యలు పరిష్కారానికి జిల్లా కలెక్టర్, నేవీ అధికారులు చొరవ చూపాలని నిర్వాసిత పెద్దలు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించి చిత్త శుద్ధితో వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

బాలికలకు బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని చింతల అగ్రహారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు నాంది ఫౌండేషన్, నాన్హి కాళీ ప్రాజెక్ట్ (బాలికలు), హెచ్‌పీసీఎల్ సంస్థలు సంయుక్తంగా బ్యాగులు పంపిణీ చేశారు. బుధవారం గ్రామ సర్పంచ్ దాడి గోపి వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ బి.భాగ్యలక్ష్మి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కాళ్ల జ్యోతి, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు నాగమణి చేతుల మీదుగా బాలికలకు బ్యాగులు పంపిణీ చేశారు. సంస్థలు ప్రతిని ధులు జ్యోతి, కాత్యాయని, సత్యకళ, మోహన లత, వసుంధర పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 41/2021 in E.P. 95/2009 in O.S. 143/2005
Between: కాలెపు వరహా నరసింహమూర్తి & వగైరాలు ...పిటీషనర్లు/డి. హెచ్. ఆర్స్
And: G.M.M.S.లీలాదేవి ...రెస్పాండెంట్/జె. డి. ఆర్
UNDER SECTION 146 OF CPC AND RULE 231 TO 235 C.R.P. NOTICE
To, రెస్పాండెంటు/జె.డి.ఆర్:
G.M.M.S. లీలాదేవి,
W/o. మోపాడ ముసలినాయుడు, హిందు, వయస్సు 48 సం॥లు Staff Nurse - KGH, R/at డోర్ నెం. 50-92-101, శాంతిపురం, విశాఖపట్నం.
పై నెంబరు అమలులో డి.హెచ్.ఆర్ అమలు బాకీనిమిత్తం అమలు దాఖలు చేసియున్నారు. సదరు అమలులో చనిపోయిన D.Hrకు వారసులను చేర్పించమని, సదరు వారసులలో కాలెపు శ్రీరామమూర్తి గారికి రూ. 81,584/-లు చెక్కు ఇప్పించాలని పిటీషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో J.Dr కు గాని / ఎవరికైననూ ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తేది. 22-11-2022 న ఉదయం గం॥ 10.30ని॥ లకు పై తెలిపిన కోర్టు లో హాజరై మీ యొక్క అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని తెలియ జేయడమైనది.
V.S.S.R.B. SRINIVAS
Advocate
Anakapalli. Cell: 94403 32949

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

Sl. No.	Tender Notice No	ECV in Rs.	Last Date & Time
1.	22/2022-23/SE/EE-IX/VMRDA, Dt.09-11-2022	7,58,282.00	15-11-2022 by 3.30 PM

For details to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

అర్ధరాత్రి దుకాణాలు కూల్చడం దుర్మార్గం

టీడీపీ నేతలు బండారు, వెలగపూడి, పల్లా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఉన్న కరక చెట్టు పోలమాంబ గుడి వద్ద దుకాణాలను కూల్చివేతను నిరసిస్తూ వ్యాపారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వారిని బుధవారం టీడీపీ నాయకులు పరామర్శించారు. అర్ధరాత్రి దుకాణాలు కూల్చడం దుర్మార్గమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యం.వి.ప్రణవ్ గోపాల్, రాష్ట్రపార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్రపార్టీ కార్యదర్శి ఆరేటి మహేష్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన రెడ్డి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి రాజమండ్రి నారాయణ, గాడి సత్యం, గొర్లె అప్పారావు, ఓమ్మి అప్పారావు, పి.జయరాజ్ జాన్, నమ్మి రవికుమార్, బుగత సత్యనారాయణ, పల్లా ఉమారాణి, వి.వి.వసంతరావు, అప్పల నర్సమ్మ శివారెడ్డి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: ఏజెన్సీలో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు దృష్టి పెట్టాలని ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.లక్ష 80 వేలు చెల్లిస్తుందని, గిరిజన ప్రాంతంలో రూ.4 లక్షలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని కొంత మేరకు పెంచే అవకాశం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ప్రతీ మండలంలో రోజుకు ఐదు వేల మంది కూలీలకు పనులు కల్పించాలని స్పష్టం చేసారు. ఈనెల 15వ తేదీన భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలను, 20వ తేదీన అన్ని సెక్రటేరియట్లలో స్వచ్ఛతా శిబిరాలు నిర్వహించాలని చెప్పారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డీఈఓ డా.పి.రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్ నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్‌ఎం రాజు, పంచాయతీ రాజ్ ఈఈ కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, డీఎల్‌పీఓ పి.ఎస్.కుమార్, ఉపాధి హామీ ఏపీడీ జె.గిరిబాబు, ఏటీడబ్ల్యూఓ ఎల్.రజని, ఎంఈఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

గుర్తించిన ప్రతి సమస్యకు పరిష్కారం..

ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - పాడేరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతి సమస్యకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగొల్లి భాగ్యలక్ష్మి పరిష్కారం చూపారు. ఇటీవల జి.మాడుగుల మండలం వెన్నెల గ్రామంలో ప్రాథమిక పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన శాసనసభ్యులు తాజాగా పాడేరు మండలం డి.గొందూరు గ్రామ సచివాలయం పరిధిలోని డి.గొందూరు పంచాయతీలో కరకపుట్ గ్రామంలో సిసి రోడ్డు వేయించాలని ఇటీవల అక్కడ జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి స్థానికులు విన్నవించిన విషయం తెలిసిందే.! ఈ సమస్యపై శాసనసభ్యులు ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించి నిధులు మంజూరు చేయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలోని సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే .! ఈ నిధుల్లో నుంచి 50 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షలు కేటాయించి బుధవారం ఆ పనులకు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీదరి రాంబాబు, వైస్ సర్పంచ్ చిట్టిబాబు, స్థానికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జలపాతాల వద్ద అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - అనంతగిరి: జలపాతాల వద్ద సందడిగా గడిపేందుకు వచ్చే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి ఎస్సై కరక రాము సూచించారు. మండలంలో గల కాశీపట్నం గోస్తనీ నది పరివాహక ప్రాంతంలో పర్యాటకులు స్నానాలు చేస్తున్న ప్రదేశాలలో బుధవారం హెచ్చరిక బోర్డులను కోఆప్షన్ సభ్యుడు మదీనాతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహారం కోసం వచ్చే పర్యాటకులు విషాదంతో తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఉండాలంటే జలపాతాల వద్ద, నదుల వద్ద కాస్త అప్రమత్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పలువురు పాల్గొన్నారు.

వేపగుంటలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

విశాలాంధ్ర - పెందుర్తి: కార్తీక మాసం పురస్కరించుకుని వేపగుంట శ్రీ ముత్యమాంబ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో బుధవారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని, పార్వతి పరమేశ్వరులను పూజించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోరాపు భాస్కర్, సంతోష్, బొడ్డు దేవుడుబాబు, కంచిబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వాహనాలను ప్రారంభించిన మేయర్, కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోనల్ కమిషనర్లు కొరకు నూతనంగా కొనుగోలు చేసిన బొలేరో వాహనాలను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ పి రాజాబాబు కలసి జెండా ఊపి ప్రారంభించారు. నూతనంగా 8 బొలేరో వాహనాలను కొనుగోలు చేసామని, వీటిని ప్రతి జోన్‌కు జోనల్ కమిషనర్లకు కేటాయించామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు 2011లో కొన్నారని అవి అధికంగా మరమ్మతులకు గురవుతున్నాయని వాటి స్థానంలో నూతనంగా వాహనాలను కొనుగోలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సుబ్బారావు, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ శ్రీరామ్మూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వివాలాంధ్ర - అనంతగిరి: ఆన్లైన్ అప్పులు, గంజాయి సాగు, నాటు సారా, రోడ్డు ప్రమాదాలపై అరకు సీఐ జిడి బాబు అవగాహన కల్పించారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో బుధవారం సీఐ జీడీ బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పంచాయతీలోని యువత మహిళలతో మాట్లాడారు. ఆన్లైన్ అప్పులు చేసి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. అలాగే నాటుసారా తయారీ, గంజాయి సాగు వంటివి చేయరాదని చేసేవారిని ప్రోత్సహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఎస్ఐ రాజాం నాయుడు, ఏపీఎస్పీ సిబ్బంది, మహిళ పోలీస్ ఉమ, స్థానిక డ్వాక్రా మహిళలు దేవి, స్వాతి, చిలకలగెడ్డ సర్పంచ్ అప్పారావు పాల్గొన్నారు.

జిల్లాలోనే నాతవరం కూలీలకు అధిక ఉపాధి

ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు

విశాలాంధ్ర - నాతవరం: జిల్లాలోనే ఈ ఏడాది ఇంత వరకు మండలంలోని కూలీలకు అధికంగా ఉపాధి పనులు కల్పించామని నాతవరం ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 90 లక్షల మంది కూలీలకు పని కల్పించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అందులో నాతవరం మండలంలో అధికంగా 5.53 లక్షలు లక్ష్యానికి గాను ప్రస్తుతం 5.45వేలకు పైగా కూలీలకు ఉపాధి పనులు కల్పించామన్నారు. మండలంలో 30 వేలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారని, అడిగిన ప్రతీ ఒక్కరికీ పని కల్పించామన్నారు. జగనన్న లేఅవుట్లలో 2వేలకు పైగా ప్రభుత్వం హౌసింగ్ కాలనీలు మంజూరు చేయగా, ప్రస్తుతం 1564 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారన్నారు. రోజు 5వేలకు పైగా కూలీలకు పని కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు.

తారురోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జికెవీధి: జికెవీధి మండలం సంకాడ పంచాయతీ కొత్తూరు నుండి గండంపల్లి వరకు తారు రోడ్డు పనులకు ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ నాగులమ్మ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేయటం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడపకు నూటికి నూరుశాతం పారదర్శకంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ, దామనపల్లి సర్పంచ్, జికెవీధి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కె.రామకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పెద్దఅగ్రహారంలో ఏఎన్ఎం సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - జికెవీధి: పెద్ద అగ్రహారంలో ఏఎన్ఎం సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులు ముక్కలి కళ్యాణి కోరారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జీకే వీధి మండల కేంద్రంనకు సుమారు 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్ద అగ్రహారం, చుట్టు పక్కల గ్రామాలకు సరైన సమయంలో సరైన వైద్య సౌకర్యం అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సకాలం లో వైద్యం అందక పలు గ్రామాలలో అనేక మంది ప్రజలు మరణించడం జరుగుతుం దన్నారు. పెద్ద అగ్రహారం గ్రామంలో ఏఎన్ఎం సబ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లయితే చిన్న అగ్రహారం, వాడమామిడి, చీపురుగొంది, వీరవరం, గొర్రెల దుర్రి, కుండలాయ గొంది, పెద్ద అగ్రహారం, ఎర్రగెడ్డ గ్రామాలకు అలాగే కొయ్యూరు మండలంనకు చెందిన మర్రిపాకల, నేరేళ్లబంద, రాజులపాడు, గొడ్డుమామిడి, నల్లబెల్లి తదితర గ్రామాలకు వైద్య సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు.

గుంటపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైయస్సార్ హెల్త్ క్లినిక్ ట్రయల్ రన్‌లో భాగంగా మండలంలోని గుంటపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ గెద్దం కన్నబాబు, సర్పంచ్ గెద్దం సుజాత, పల్యాల లచ్చబాబు, పల్లి దుర్గారావు, వైద్యాధికారులు విద్యాసాగర్, రత్న శేఖర్ పాల్గొన్నారు.

జనసేనతోనే నిస్వార్ధ రాజకీయాలు సాధ్యం

విశాలాంధ్ర - నర్సీపట్నం: జనసేన పార్టీతోనే అధికారంలోకి వస్తేనే నిస్వార్ధ రాజకీయాలు సాధ్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, బలిశెట్టి సత్యనారాయణ అన్నారు. బుధవారం గొలుగొండ మండలం పాతకేడిపేటలో ఇటీవల మరణించిన జనసేన కార్యకర్తలు అనిశెట్టి శివ, వీరుల శివల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గొలుగొండ మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో వారు మాట్లాడారు. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు రూ.5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజుల్లో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు జనసైనికులందరూ కష్టించి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, నర్సీపట్నం మండల అధ్యక్షులు వూడి చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు మల్లాడి శ్రీను, బైన మురళీ, లంక సత్యనారాయణ, ప్రసాద్, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాడి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: పాడిపశువులకు ఇటీవల సోకుతున్న విదేశీ వ్యాధి లెగ్ ఫిస్కిన్ రాకుండా నివారించేందుకు ముందు చూపుగా పాడి పశువులకు ప్రభుత్వం విశాఖ డైరీ సమన్వయంతో నివారణ టీకాలు వేస్తున్నట్లు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి టెక్నీషియన్ వరహాలబాబు తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ కొత్తపాలెం గ్రామ పొలాల్లో ఉన్న పాడి పశువులకు బుధవారం ఈ వ్యాధికి సంబంధించిన నిరోధక టీకాలను సొసైటీ కార్యదర్శి దాడి లక్ష్మణరావు, ప్రభుత్వ సిబ్బందితో కలసి ప్రతి పశువుకి టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై లోకల్ చానెళ్లలో ప్రచారం కల్పించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: బాలల హక్కులు, వారి పరిరక్షణ చట్టాలపై రాష్ట్ర ఫైబర్ నెట్ సంస్థ ద్వారా అన్ని జిల్లాల్లో ప్రసారమయ్యే లోకల్ చానెళ్లలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మెన్ పి.గౌతమ్ రెడ్డిని కోరారు. బుధవారం ఎంవీపీ కాలనీలో ఆయనతో సమావేశమైన సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణపై చట్టలైన బాల్య వివాహాలు నిషేధ చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, పోక్సో చట్టం తదితర అంశాలపై నిర్విరామంగా లోకల్ ఛానెళ్ల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలు, స్క్రోలింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ నగర కన్వీనర్ కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు నిర్వాసితుల సమస్యలను ప్రధాని మోదికి నివేదిస్తాం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: స్టీలు ప్లాంట్‌లో ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని విశాఖపట్నం పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ దృష్టికి తీసుకువెళ్లడానికి నిర్వాసితుల సంఘం తీర్మానించింది. బుధవారం పెదగంట్యాడలో నిర్వాసిత నాయకుడు పులి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైసీపీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీకి నిర్వాసితుల సమస్యలపై కేంద్ర మంత్రుల ద్వారా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొందేసి సత్యారావు, అనిపెద్ది మసేనురావు, శంకర నారాయణ, మార్టూపూడి వరదేసి, యేల్లేటి శ్రీనివాసరావు, గొందేసి ప్రభాకరరెడ్డి, మంత్రి గోపీ, నమ్మి అప్పలనాయుడు, పాలెశెట్టి శ్రీనివాసరావు, నందికి తాతారావు, నమ్మి అప్పారావు, కె.ముసలయ్య, నాగిరెడ్డి, కొరిబిల్లి అప్పారావు, పిట్టరెడ్డి, అంజూరి దీపక్, అచ్యుత్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నకు సంఘీభావం తెలిపిన లాలం చందు

విశాలాంధ్ర-రాంబిల్లి: ఇటీవల అక్రమంగా అరెస్టు కాబడిన ఉత్తరాంధ్ర టైగర్, బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడిని బుధవారం నాడు నర్సీపట్నంలో ఆయన నివాసంలో అఖిల భారత మెగా రామ్ చరణ్ యూత్ అధ్యక్షుడు లాలం చందు తన మిత్ర బృందంతో కలిసి సంఘీభావం తెలియశారు.

13న వైజాగ్ నేవీ మారథాన్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఈ నెల 13న బీచ్ రోడ్డులో వైజాగ్ నేవీ మారథాన్ నిర్వహించనున్నట్టు తూర్పు నౌకాదళ అధికారులు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మారథాన్‌ను క్లీన్ అండ్ గ్రీన్ వేడుకగా నిర్వహించుటకు కృషి చేస్తున్నామని, పేపరు కప్పులు, ప్లాస్టిక్ సీసాలు నిషేధమని, మారథాన్ నందు పాల్గొను వారు స్వంత నీళ్ళ సీసాలను తెచ్చుకోవాలన్నారు. నవంబర్ 11, 12 తేదీలలో ఉ 10.00 నుంచి సా 6.00 మధ్యన వెల్ కమ్ హెూటెల్ బీ ఐబీ ఎక్స్ పో వద్ద తమ పేరు నమోదు చేసుకుని రేస్ కిట్ పొందవచ్చునని తెలిపారు. ఎవరైనా నమోదు చేసుకోలేకపోతే www.vizagnavymarathon.com (వైజాగ్ మారథాన్ వెబ్సైట్) నందు నమోదు చేసుకోవచ్చున న్నారు. ఈ సమావేశంలో కమాండర్ నరేష్ వరికో, కమాండింగ్ ఆఫీసర్, ఐ.ఎన్.ఎస్ కళింగ, రేస్ డైరక్టర్ డాక్టర్ మురళి నన్నపనేని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు హర్షిత చంద్ర, డా.హరీష్.టి, కేర్ హాస్పిటల్, సోహన్ హట్టంగడి, హెరిటేజ్ ఎన్విరాన్‌మెంట్ కార్యకర్త, హర్ ముజందర్ గబ్బా, జనరల్ మేనేజర్ పాల్గొన్నారు.

ఏడిబి, ఎఫ్‌సిడిఓ అధికారులతో జివిఎంసి కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో చేపడుతున్న పలు ప్రాజెక్టు పనులపై ఏ డి బి, ఎఫ్ సి డి ఓ అధికారులతో జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నగరంలో సుమారు 33 కోట్ల రూపాయలతో చేపడుతున్న మూడు ప్రాజెక్టుల పనుల పురోగతిపై వారు చర్చించారు. ఇప్పటికే మేఘాద్రి గెడ్డపై మూడు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ పనులు పూర్తయి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. అలాగే ముడసర్లోవ రీక్రియేషన్ ప్రాజెక్టు, 75 ఈ-వాహనాల తో పాటు మూడు లొకేషన్ లలో నాలుగు చార్జింగ్ పాయింట్లు పనుల పురోగతిపై చర్చించారు. ఈ సమీక్షలో బ్రిటిష్ హై కమిషన్ అధికారులు జైసింగ్ వర్మ, శాంతినోమిత్ర, ఏడిపి అధికారులు వీరేందర్ శర్మ, అనిత జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి, కార్యనిర్వహక ఇంజనీరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన చలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో చలి తీవ్రత పెరిగింది. గత రెండు రోజులుగా మంచు అధికంగా కురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చలి గాలులు కూడా అధికమయ్యాయి. ఉదయం 8 గంటల వరకు మంచు కురుస్తుంటంతో వాహనదారులు లైట్ల వెలుగులో ప్రయాణాలు చేస్తున్నారు.

తనకు అవకాశం కల్పిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర - సీలేరు: తనకు అవకాశం కల్పిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ అన్నారు. బుధవారం సీలేరు వచ్చిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం ఉండటానికి కారణం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో జీవనదులపై ఉన్న ప్రాజెక్టులు నిర్మించకపోవడంతో ఇక్కడ ఉండే రైతులు, కూలీలు వలసబాట పడుతున్నారన్నారు. సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి దశాబ్దాలు గడిచినప్పటికీ అవి పూర్తికాకపో వడంతో అతీగతీ లేకుండా పడి ఉన్నాయని చెప్పారు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఇక్కడ పట్టభద్రులు వేరే పట్టణాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లిపోతున్నారని ఆమె అన్నారు. దీనికి పరిష్కారంగా కొత్త ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడంతో పాటు ఉపాధి ఇస్తున్న స్టీల్‌ప్లాంట్ వంటి సంస్థలను కాపాడుకోవాలన్నారు. తనకు అవకాశం ఇస్తే పట్టభద్రులు సమస్యలు, ఇటువంటి సమస్యలపై గొంతెత్తడంతో పాటు వారు చేసే పోరాటాల్లో పాల్గొంటానని చెప్పారు. అనంతరం పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి

విశాలాంధ్ర - నర్సీపట్నం: జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. బుధవారం రాత్రి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును సంఘీభావం తెలియజేసేందుకు నర్సీపట్నంలోని అయ్యన్న స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే పనిగా పెట్టుకుందన్నారు. వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లాలం కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీపై దాడులు

విశాలాంధ్ర - పాడేరు :అదనపు ఎస్పీ (పరిపాలన) జాయింట్ డైరెక్టర్ సెబ్ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డివిజి రాజు ఆధ్వర్యంలో హుకుంపేట మండలం రాతులపుట్టు గ్రామ శివారు వద్ద నాటుసారాపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 52 ప్లాస్టిక్ డ్రమ్ములతో 10,400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. బెల్లపు ఊట యొక్క స్వంతదారుడైన ఒక అనుమానిత వ్యక్తిని గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఈబి సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.